క్లుప్తంగా

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హొళగుంద: రోజు రోజుకు ఎండలు పెరుగుతండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి న్యూటన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, ఎండలో పనులు చేయవద్దని సూచించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. మంచినీరు, పండ్లు తీసుకోవాలని, మితాహారం మంచిదని చెప్పారు.

వైఎస్సార్‌సీపీతోనే సమగ్రాభివృద్ధి

మద్దికెర: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ విజయుడు విన్నవించారు. వారు శనివారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనన్నారు. ఐడీసీ డైరెక్టర్ వెంకటేశులు, మండల కన్వీనర్ వెంకటేశులు, వైస్ ఎంపీపీ మహేష్‌రెడ్డి, నాయకులు బురుజుల శేఖర్, సీతారామిరెడ్డి, మాజీ ఎంపీపీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

టీబీ డ్యాంలో 3.5 టీఎంసీల నీరు నిల్వ

హొళగుంద: ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి రిజర్వాయర్, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు వరదాయిని అయిన తుంగభద్ర డ్యాంలో నీరు డెడ్ స్టోరేజ్‌కు చేరింది. గత ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో డ్యాంలో నీటి నిల్వ అడుగంటింది. డ్యాంలో శుక్రవారం నాటికి 1633 అడుగులకు గాను 1577.94 అడుగులతో 105,788 టీఎంసీలకు గాను 3.548 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నాయి. ఇన్‌ఫ్లో జీరో ఉండగా ఔట్‌ఫ్లో రూపంలో రాయబసవన కాలువకు 138 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

అక్రమ మద్యం పట్టివేత

తుగ్గలి: మండల పరిధిలోని శభాష్‌పురంలో శనివారం అక్రమ మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 23 బాక్సుల మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శ్రీనివాసులు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో బి.విరూపాక్షి

దేవనకొండ: మండలంలోని గుండ్లకొండ మేజర్ గ్రామ పంచాయతీలో కురువ సామాజిక వర్గానికి చెందిన 250 కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, గుండ్లకొండ సర్పంచ్ గఫూర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి బి.విరూపాక్షి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కురువ దస్తగిరప్ప, కురువ సంకన్న, రాముడు, చింతలకొండ రవి, ఈడిగ పెద్ద రంగన్న, చింతలకొండ జయచంద్ర ఉన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ ప్రచారం

ఆస్పరి: మండలంలోని డి.కోటకొండ, బైలుపత్తికొండ, గార్లపెంట, కైరుప్పల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పెద్దయ్య శనివారం తెలిపారు. పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు.

టీడీపీ హామీలను నమ్మొద్దు



బోయనపల్లెలో ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను, ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి కోరారు. ఆయన శనివారం మండల పరిధిలోని బోయనపల్లె గ్రామంలో పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, గ్రామ నాయకుడు అశోక్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లిన ఆయనకు మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. టీడీపీ నాయకుల కల్లిబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనను తిరిగి తెచ్చుకుందామన్నారు. గ్రామ నాయకులు కిశోర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, హనుమంతు, వివిధ గ్రామాల నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిని గెలిపించండి

- అబద్ధపు హామీలను గుప్పిస్తున్న టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరూపాక్షి



కుంకనూరులో విరూపాక్షి రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలు

దేవనకొండ: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి సంక్షేమాభివృద్ధిని గెలిపించాలని ఆలూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బి.విరూపాక్షి ప్రజలను కోరారు. శనివారం మండలంలోని కుంకనూరు, నల్లచెలిమల, తువ్వదొడ్డి, గుండ్లకొండ, నేలతలమరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సీఎం జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటు వేసి జగనన్నను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలందరికీ మంచి చేస్తున్న జగనన్న పాలన కొనసాగాలంటే ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బివై. రామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 2014లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు.. మరోసా భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో మీ ముందుకు వస్తున్నాడని, ఆయన మాటలు నమ్మొద్దని సూచించారు. అబద్ధపు హామీలు ఇస్తున్న బాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని చెప్పారు. పార్టీ ఆలూరు ఎన్నికల అబ్జర్వర్ సురేంద్రరెడ్డి, జెడ్పీటీసీ రామకృష్ణ, నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కురువ సంఘం అధ్యక్షురాలు శశికళ, మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, కో-కన్వీనర్ కబీర్‌దాస్, గుండ్లకొండ సర్పంచ్ కాసింబీ, నాయకులు దివాకర్ నాయుడు, అలారుదిన్నె ప్రభాకర్ రెడ్డి, నిజాల్‌రెడ్డి, గఫూర్, తువ్వదొడ్డి మోహన్‌రెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి మధు మోహన్‌రెడ్డి, జలంధర్, మల్లికార్జున, రామప్ప, గిట్ట పరమేష్, వీరేష్ పాల్గొన్నారు.



నల్లచెలిమలలో ప్రజలకు అభివాదం చేస్తున్న బి.విరూపాక్షి



దొడగొండలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సిద్దాపురంలో బుసినే విరూపాక్షి తరఫున ప్రచారం చేస్తున్న నాయకులు

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం మండలంలోని దొడగొండ, తొగలుగల్లు, ఐనకల్లు, చిన్నహోతూరు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈనెల 13న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి కర్నూలు ఎంపీగా బీవై రామయ్య, ఎమ్మెల్యేగా బుసినె విరూపాక్షిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, నాయకులు కట్టెల గోవర్ధన, పెద్దయ్య, బసవరాజు, సుంకర రామాంజనేయులు, పురుషోత్తమరెడ్డి, కేశవరెడ్డి, లక్ష్మన్న, హరికృష్ణ, ప్రకాష్, దుమ్మా నరసింహులు, రాజశేఖర్, ఉలైన్న, విజయ్‌కుమార్, కృష్ణ, గోవిందు, బాలరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

ఆలూరు: ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని హాలహర్వి ఎంపీపీ నెట్టకంటేమ్మ, మండల కన్వీనర్ రామిరెడ్డి ఓటర్లను కోరారు. హాలహర్వి మండలంలో సిద్ధాపురం, అమృతాపురం, బాపురం, పచ్చార్లపల్లి తదితర గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మండల కో-కన్వీనర్ మల్లికార్జున, టి.చాకిబండ గ్రామ సర్పంచ్ ఓబులపతి, ఎంపీటీసీ గాదిలింగప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు అర్ధగేరి శ్రీనివాసులు, నాయకులు గంగాధర్‌గౌడు,రవి, సూరి, అంజి, బింగి లక్ష్మన్న, ఉమేష్ ఉన్నారు.

చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల నాయకలు దౌల్తాపురం గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కన్వీనర్ మారయ్య రామాంజినమ్మ, సత్తిరెడ్డి, లాల్ స్వామి,సురేష్ రెడ్డి, శేఖన్న పాల్గొన్నారు.



దౌల్తాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఎరుకులచెరువులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పక్కన ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య

చంద్రబాబుకు ఓట్లు అడిగే హక్కులేదు

కృష్ణగిరి: 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏనాడూ ఇచ్చిన మాట నిలబెట్టుకోని చంద్రబాబుకు జనాలను ఓట్లు అడిగే హక్కులేదని కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని కోయిలకొండ, ఎరుకలచెరువు, ఆగవేలి, జి.మల్లాపురం, పోతుగల్లు, చిట్యాల, ఆలంకొండ, కటారుకొండ గ్రామాల్లో శనివారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి, పార్టీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడుతో కలిసి వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు వారికి ఘనస్వాగతం పలికారు. కోయిలకొండ గ్రామంలో త్రైత సిద్ధాంతం, ప్రబోధానంద సమితి సభ్యులు క్రేన్‌ద్వారా భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఆయా ప్రచారాలలో అభ్యర్థులు మాట్లాడుతూ.. టీడీపీ కూటమి 2014లో ఇచ్చిన మేనిఫెస్టో అమలు చేయలేదని, ఇప్పుడు మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారన్నారు. వారికి అధికారం ఇస్తే ప్రజలను నట్టేట ముంచుతారన్నారు. ఈనెల 13వ తేదీన ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి వైఎస్సార్‌సీపీ పాలనలో మేలు జరిగిందని భావిస్తే తమకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. టీడీపీకి ఓటు వేస్తే ఇబ్బందులు తప్పవని గుర్తు చేశారు. తమ హయాంలో పత్తికొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన ప్రజలకు వందల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. జగనన్న కాలనీ ద్వారా ఇళ్లు, గ్రామాలలో రోడ్లు, రహదారులు నిర్మించి చెరువులకు నీళ్లు ఇచ్చామన్నారు. చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ అభ్యర్థి తొడలు కొట్టడం, మీసం మెలేయడాలు తగదన్నారు. చంద్రబాబు 40ఏళ్ల రాజకీయ చరిత్రలో చేపట్టలేని పనులు తమ ప్రభుత్వంలో ఐదేళ్లలో చేసి చూపామన్నారు. టీడీపీ అభ్యర్థి, కుటుంబీకులు ఇన్నేళ్లు గ్రామాల్లో ఫ్యాక్షన్ గొడవలు సృష్టించి లబ్ధిపొందారని, ఇప్పుడు సైతం అలా చేస్తామంటే వారి ఆటలు సాగవన్నారు. ఫ్యాక్షన్ వద్దు, అభివృద్ధే ముద్దు అనే నినాదంతో తాము ముందుకు వెళుతున్నామన్నది గుర్తుంచుకోవాలని సూచించారు. సర్పంచ్‌లు తెలుగు వాణిశ్రీ, కురువ అంజనమ్మ, కురువ మాదేవమ్మ, ఎంపీటీసీ సభ్యులు తలారి కృష్ణయ్య, రామలక్ష్మి, బేతపల్లి రాజేశ్వరి, రాజేశ్, మురళీధర్‌రెడ్డి, నాయకులు గోవిందరాజులు, శంకరయ్య, నాగరాజు, ప్రహ్లాద, పరుశరాముడు, తెలుగు వెంకటేశ్, జలుపాల మద్దిలేటి కార్యకర్తలు పాల్గొన్నారు.



కోయిలకొండలో అభ్యర్థులకు గజమాలతో స్వాగతం

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ



వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కంగాటి రామ్మోహన్ రెడ్డి, నాగార్జున రెడ్డి తదితరులు

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో శనివారం వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో గ్రామ వాల్మీకి ఐక్య సంఘం, గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి, గ్రామ నాయకుడు, ఎంపీటీసీ నాగార్జున రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అచ్యుతానందరెడ్డి తదితరులు ప్రతిష్ఠ అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, గ్రామ వాల్మీకి నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను, గోవిందు, నాయుడు, శంకర్, మద్దిలేటి, మధు, రామకృష్ణ తదితరులు నిర్వాహకులుగా వ్యవహరించారు. ప్రతిష్ఠ పురస్కరించుకుని గ్రామంలోని రాధాకృష్ణ ఆలయంలో రామనామతారక మంత్ర స్మరణ 24 గంటల పాటు నిర్వహించారు. పలు ఆలయాల పీఠాధిపతులు, ప్రముఖులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఆర్‌ఓ నీలపు రామలక్ష్మి

పత్తికొండ రూరల్: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఓ, ఆర్డీఓ నీలపు రామలక్ష్మి సూచించారు. ఆమె శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మాట్లాడుతూ.. పోలింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది, సైనిక దళాల సిబ్బంది, 40 శాతానికి పైగా వికలత్వం ఉన్న దివ్యాంగులు, 85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులని తెలిపారు. దీంతో పాటు కోవిడ్ బాధితులుగా ఉన్న ఓటర్లు, అత్యవసర సేవలుగా గుర్తించబడిన రైల్వే, ఆర్టీసీ, ఫైర్, మెడికల్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వేయవచ్చునన్నారు. ఇప్పటివరకు 1500 పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. పత్తికొండలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో 6, 7, 8వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

6 నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



మాట్లాడుతున్న ఆర్‌ఓ డి.రామునాయక్

ఆలూరు: పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 6,7, 8వ, తేదీల్లో స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో 126,147 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. రామునాయక్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు ఓటును వినియోగించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కు దాదాపు 1,071 మంది కర్నూల్, నంద్యాల జిల్లాల నుంచి కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అదే రోజుల్లో హోం ఓటు కోసం 228 మంది ఉన్నారన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సృజన ఆదేశించారని తెలిపారు.

ఆంజనేయుడికి అభిషేక పూజలు



పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

కౌతాళం: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలకు శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు. దీంతో స్వామి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. కౌతాళంతో పాటు అగసలదిన్నె గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి, సుళేకేరి గ్రామ శివారులో వెలసిన బుడుములదొడ్డి ఆంజనేయ స్వామి దేవాలయం, ఎరిగేరిలో వెలసిన పులిగట్టు ఆంజనేయస్వామి దేవాలయాల్లో స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున అర్చకులు స్వామికి సుప్రభాతసేవ, మహామంగళహారతి, ఆకుపూజ, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలను చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

హెలిప్యాడ్ పరిశీలన

ఆదోని అర్బన్: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆదోనికి విచ్చేస్తున్నారు. ఈ మేరకు శనివారం ఆర్ట్స్ కళాశాలలో హెలిప్యాడ్ స్థలాన్ని నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) అధికారి అరుణ్ పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు హెలికాప్టర్‌లో రాజ్‌నాథ్‌సింగ్ ఆదోనికి చేరుకుంటారు. ఆర్ట్స్ కళాశాల నుంచి వాహనంలో బయలుదేరి ఎమ్మిగనూరు సర్కిల్ నుంచి రోడ్డు షో నిర్వహిస్తారు. కోట్ల కూడలి వరకు రోడ్డు షో నిర్వహించి సభలో ప్రసంగిస్తారు. సభ అనంతరం పాత బస్టాండు మీదుగా ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వరకు రోడ్డు షో నిర్వహించి, అనంతరం తిరుగు ప్రయాణం కానున్నారు. డీఎస్పీ శివనారాయణస్వామి, ట్రైనీ డీఎస్పీ ధీరజ్, సీఐ నరసింహరాజు, బీజేపీ అభ్యర్థి పార్థసారథి, బీజేపీ కో-ఆర్డినేటర్ విట్టా రమేష్ ఉన్నారు.



ఆర్ట్స్ కళాశాలలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎన్ఎస్‌జీ అధికారి అరుణ్

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం

పత్తికొండ రూరల్: పేదల ఇంటి ముంగిటకే సంక్షేమాన్ని చేర్చిన జననేత జగనన్న పాలనను మళ్లీ తెచ్చుకుందామని మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ కోరారు. శనివారం పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక, ఉప సర్పంచు కళావతి, పార్టీ నాయకులు కంగాటి వసంతమ్మ తదితరులు పత్తికొండలోని వీకె.ఆదినారాయణరెడ్డి నగర్, నాయిబ్రాహ్మణ కాలనీ, జగజ్జీవన్‌రాం కాలనీ, సవారమ్మ కాలనీల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని రెండోసారి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీపీ నారాయణదాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, నాయకులు సోమశేఖర్, టైలర్ వెంకటేశ్వరరెడ్డి, లలితరామచంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, జయభరత్‌రెడ్డి, జయరాముడు, తదితరులు పాల్గొన్నారు.



పత్తికొండలో ఓటు అభ్యర్థిస్తున్న నాగరత్నమ్మ

9న బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం

ఆదోని అర్బన్: ఈనెల 9వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఆదోని పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు నఖాతే శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన శనివారం తన స్వగృహంలో మాట్లాడుతూ.. సమావేశానికి పట్టణంలోని బ్రాహ్మణ సోదర, సోదరీమణులందరూ తప్పక హాజరుకావాలని కోరారు. బ్రాహ్మణ సంఘం నాయకులు వెల్లాల మధుసూదనశర్మ, దేశాయ్ గిరి, నఖాతే శ్రీధర్, దేశాయ్ చక్రధర్, గరుడాద్రి దత్తాత్రేయశర్మ, భీమ్‌సేనరావు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

గోనెగండ్ల: మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామానికి చెందిన బోయ లక్ష్మి (34) కడుపునొప్పి తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. వివరాలు.. గ్రామానికి చెందిన బోయ లక్ష్మి, భర్త వెంకటేష్ గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. లక్ష్మి గత కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. జీవితంపై విరక్తి చెంది శనివారం తెల్లవారుజామున ఇంట్లో పైకప్పుకు ఉన్న కొక్కేనికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

జగనన్నతోనే గిరిజనాభివృద్ధి

తుగ్గలి: వైఎస్ జగన్నతోనే గిరిజనాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు పులికొండ నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జిట్టా నాగేష్‌యాదవ్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, నారాయణనాయక్, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు భాస్కరనాయక్ అన్నారు. సార్వత్రికల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంగాటి శ్రీదేవి, బీవై రామయ్యను గెలిపించాలని కోరుతూ శనివారం దిగువ చెర్వుతండ, పై చెర్వుతండ, మిద్దెతండ, చిగుర్లగుట్టతండ, గుండాలతండ, లక్ష్మితండ, జాప్లాతండ, జీఎర్రగుడిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు రమ్య, మధుసూదనరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారికి సుగాలీ మహిళలు నృత్యాలు, పాటలతో ఘనస్వాగతం పలికారు. వైఎస్ జగనన్న గిరిజనులకు అండగా నిలిచారని, ఐదేళ్లలో పలు సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. మేలు చేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో దివ్యాంగుడు బలరాంనాయక్ పాల్గొని జగనన్నే మా భవిష్యత్తు అంటూ నినదిస్తూ ఉత్సాహం నింపారు. సర్పంచ్‌లు బనావత్ లక్ష్మి, జిట్టా వరలక్ష్మి, నాయకులు జిట్టా లక్ష్మిదేవి, నారాయణనాయక్, దేవేంద్రారెడ్డి, సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెర్వుతండాలో జగనన్నకు మద్దతు తెలుపుతున్న సుగాలీలు

పింఛన్ కోసం పడిగాపులు

హొళగుంద: మూడు రోజులుగా పింఛన్‌దారులు అష్టకష్టాలు పడుతున్నారు. పింఛన్ సొమ్ము బ్యాంకుల్లో జమ చేస్తామని చెప్పడంతో బ్యాంక్‌ల చుట్టూ తిరుగుతున్నారు. కొందరి అకౌంట్లు పనిచేయకపోవడం, మరికొన్నింటికి ఆధార్ లింక్ లేకపోవడంతో తదితర కారణాలతో స్థానిక ఎస్‌బీఐ వద్ద పడిగాపులు కాస్తున్నారు. మండలంలో మొత్తం 6,115 పింఛన్‌లు ఉండగా వారిలో 1,291 మందికి మాత్రమే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ ఇచ్చారు. మిగిలిన 4,824 మందికి ఖాతాల్లో జమయ్యాయి. అయితే వివిధ సమస్యల కారణంగా అధిక శాతం పింఛన్ సొమ్ము తీసుకోలేకపోయారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): మండలంలో 6277 మందికి బ్యాంకు ఖాతాలో పింఛన్ సొమ్ము జమకావడంతో లబ్ధిదారులు అష్టకష్టాలకోర్చి దూరప్రాంతాలలోని బ్యాంకుల వద్దకు, బీసీ పాయింట్ల వద్దకు వెళ్లి నగదు తీసుకోవాల్సి వస్తోంది. ఒక వైపు తమకు ఇలాంటి పరిస్థితి కల్పించిన చంద్రబాబుపై ఏకరువు పెడుతూనే ఎలాగైనా తమ పింఛన్ ఇంటివద్దనే ఇప్పించే ఏర్పాటు చేయాల్సిందిగా పింఛన్‌దారులు కోరుతున్నారు.

పాత పద్ధతి బాగుండేది



ఇంతకు ముందు వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చే పద్ధతి బాగుండేది. నాలాంటి వృద్ధులు, కంటి చూపు లేనివారు చాలా మంది బ్యాంకుల వద్దకు రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. సొమ్ము కోసం బ్యాంకుకు వస్తే ఆధార్ లింక్ లేదని ఇంకా ఏవేవో చెబుతున్నారు. ఏమీ అర్థం కాక దిక్కులు చూస్తున్నాం. మళ్లీ పాత విధానం వచ్చేలా చేస్తే మాలాంటి వాళ్లకు ఈ కష్టాలు ఉండవు. అయినా చంద్రబాబు ఎందుకిలా చేస్తున్నాడో అర్థం కావడం లేదు.

– ఫక్కీరమ్మ, హొళగుంద

అకౌంట్ ఫ్రీజ్ అయి తిప్పలు



ఈమె పేరు జరిపిటి సుంకులమ్మ. ఈమె బ్యాంకు ఖాతా నుంచి కుటుంబ సభ్యులు క్రాప్‌లోన్ తీసుకుని రెన్యువల్ సైతం చేయకపోవడంతో అకౌంటు ఫ్రీజ్ అయ్యింది. బ్యాంకు ఉద్యోగులు ఖాతాను పునరుద్ధరిస్తామని చెప్పడంతో ఉదయం నుంచి బెంగపడుతూ అక్కడే వేచి ఉంది. చివరకు బ్యాంకు అధికారులు ఖాతా పునరుద్ధరించి పింఛన్ ఇవ్వడంతో ఊపిరి పీల్చుకుంది. 58 నెలలుగా సక్రమంగా పింఛన్ తెచ్చి ఇచ్చిన వలంటీర్లను ఇంటి వద్దకు రాకుండా చేసిన టీడీపీ నాయకులను తిట్టుకుంటూ ఇంటికి వెళ్లిపోయింది.



హొళగుంద ఎస్‌బీఐ వద్ద ఆధార్ లింక్ కోసం గుమిగూడిన పింఛన్‌దారులు



మద్దికెరలో పింఛన్ కోసం గుమిగూడిన లబ్ధిదారులు



వెల్దుర్తి యూనియన్ బ్యాంకులో పింఛన్‌దారుల రద్దీ

రమణీయం.. తిమ్మగురుడి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గూడూరు: పట్టణంలో తిమ్మగురుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సంపూర్ణ రథోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తుల జయ జయ ధ్వానాలు, మేళతాళాల నడుమ జై తిమ్మగురుడు స్వామి అంటూ రథం ముందుకు కదిలింది. అంతకుముందు స్వామివారి ఉత్సవ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి రథంపై కొలువుదీర్చారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ మాజీ సభ్యులు ఎస్‌ఈ భాస్కర్, పి.రామాంజనేయులు, ఈఓ గుర్రెడ్డి రథానికి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు, కోడుమూరు, సి.బెలగల్ ఎస్ఐలు హనుమంతప్ప, నరసింహులు, రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.